BHARATH SAMACHAR DIGITAL

27, డిసెంబర్ 2025, శనివారం

భారత్ సమాచార్

# కర్నూలులో 29న ప్రజాఫిర్యాదుల వేదిక




**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా**: కర్నూలు కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో ఈ నెల 29న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా స్థాయితోపాటు మండల, మున్సిపల్, డివిజన్ కేంద్రాల్లోనూ ఒకేసారి నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలు, అర్జీలను సంబంధిత అధికారులకు నేరుగా తెలియజేసేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని 1100 కాల్ సెంటర్ లేదా meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.